ప్రభుత్వ నిబంధనలు పాటించని రవీంద్ర భారతి విద్యాసంస్థలను సీజ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జిల్లా వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న రవీంద్ర భారతి విద్యా సంస్థలను సీజ్ చేయాలని రవీంద్రభారతి స్కూల్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం డిఇఓ కార్యాలయంలో సూపర్డెంట్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ

సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఎన్.నాగభూషణ్, జీ.ఫణీంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవిలు ధర్నా అనంతరం వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా వ్యాప్తంగా రవీంద్ర భారతి విద్యాసంస్థలలో కనీస మౌలిక వసతులు లేకుండా, యూనిఫామ్, పుస్తకాలు పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ, స్కూల్ ఫీజు పేరుతో ప్లే గ్రౌండ్ లేకుండా, ఫైర్ సర్టిఫికెట్ లేకుండా విద్యా హక్కుల చట్టం ప్రకారం ఏఒక్క అంశం కూడా పాటించకుండా విచ్చలవిడిగా, వారి ఇష్టానుసారంగా స్కూల్ యాజమాన్యం నడుపుతున్న రవీంద్ర భారతి విద్యాసంస్థలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరంపై సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బి.ప్రసాద్, రమణ, కిషోర్, ముకుంద, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్లు ఉపాధి అవకాశాల కోసం అన్వేషించాలి

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ట్రాన్స్ జెండర్లు ఉపాధి అవకాశాల కోసం అన్వేషించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలు మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా సూచనపై కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు న్యాయ సేవా సదన్‌లో శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలోని విద్యావంతులైన ట్రాన్స్ జెండర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ పట్టభద్రులైన ట్రాన్స్ జెండర్లు మరియు పట్టబద్ధులైన తప్పనిసరిగా ఉద్యోగాల కోసం అన్వేషించి సంఘంలో గౌరవప్రదమైన ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఇతర విద్యార్హతలు ఉన్న ట్రాన్స్ జెండర్లు సైతం తగిన ఉపాధి కోసం అన్వేషించి ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గేదెల ఇందిరా ప్రసాద్, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

మహిళా సంఘాలు బలోపేతం చేయాలి

ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు విమల

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మహిళా సంఘాలను బలోపేతం చేయాలని, వారి సమస్యలపై పోరాటాలు చేసి సాధించుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) అధ్యక్షురాలు విమల అన్నారు. వజ్రపు కొత్తూరు మండలం వంకులూరు గ్రామంలో జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు అరేలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని సంఘాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మహిళా నూతన కమిటీలు ఏర్పాటు చేసి వారి సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. మండలాల వారిగా మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలపై అనేక దాడులు హత్యాచారాలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలాస నియోజకవర్గం సిపిఐ కన్వీనరు చాపర వేణుగోపాల్‌లతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా చరణ్ ఎంపిక

విశాలాంధ్ర-టెక్కలి: స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వారు గురువారం రాత్రి విడుదల చేసిన ఫలితాల్లో టెక్కలి మండలం బలరాంపురం గ్రామానికి చెందిన దివ్వల చరణ్ అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో భాగంగా ఆల్ ఇండియాలో 33వ ర్యాంకు సాధించారు. గతంలో ఈయన పంచాయతీ సెక్రెటరీగా, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్(2021), ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్‌గా (2022), దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా(2023) విధులను నిర్వహించారు. ప్రస్తుతం ఈయన గుంటూరులో ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన ప్రస్తుతం అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా ఆంధ్రప్రదేశ్ విభాగానికి (కాగ్)ఎంపిక కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తండ్రి మల్లేశ్వరరావు ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. తల్లి శార్వాణి గృహిణిగా ఉన్నారు. చరణ్ 10వ తరగతి వరకు ఏపి రెసిడెన్షియల్ స్కూల్లో సింహాచలంలోనూ, అలాగే బి టెక్ జిఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, రాజాంలో చదువు కున్నారు. తల్లిదండ్రులు తన తనయుడు తదుపరి మంచి గ్రూప్ వన్ ఉద్యోగిగా స్థిరపడాలన్న వారి ఆశయాలను కలలు నెరవేర్చాలని ఆకాంక్షిస్తున్నారు.

విద్యార్థినికి అభినందనలు

విశాలాంధ్ర-పలాస : కర్నూల్ జిల్లా మహానందిలో జరిగిన సబ్ జూనియర్ ఇంటర్ జిల్లా బాల్ బాడ్మింటన్ పోటీల్లో కాశీబుగ్గ విద్యావాహిని కళాశాలలో చదువుతున్న విద్యార్థిని శిష్టు ప్రియమణి బంగారు పతకం సాధించడంతో శుక్రవారం కళాశాల ఆవరణలో గ్రీన్ ఆర్మీ, యాజమాన్యం సంయుక్తంగా ప్రియమణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పైల తిరుమలరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, వివిధ రంగాల్లో రాణించాలంటే కృషి, పట్టుదల, దీక్ష, క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. గురువులు చెప్పేది ఆచరిస్తే ఏదైనా సాధించవచ్చని ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి చదువుతున్న విద్యాసంస్థకు పేరుప్రఖ్యాతులు వస్తాయన్నారు. సినీనటుడు అమ్మా రామక్రిష్ణ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులకు చాలా పాఠాన్ని నేర్పిస్తాయని, కృంగిపోకుండా లక్ష్యంతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని అన్నారు. కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే నాయీ బ్రాహ్మణులకు గుర్తింపు

కార్పొరేషన్ డైరెక్టర్ 'ముంగిండి'

విశాలాంధ్ర-ఆమదాలవలస : వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నుంచి నాయి బ్రాహ్మణ కళాకారుల సంఘానికి మంచి గుర్తింపు లభించిందని నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ముంగిండి రమణమ్మ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక నాయి బ్రాహ్మణ వాయిద్య, సంగీత కళాకారుల అందరికీ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. డైరెక్టర్ ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులకు గుర్తింపు కార్డు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు సహకార సంఘం ద్వారా ఆర్థిక చేయూతను అందించడమే కాకుండా పదివేల రూపా యలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏటా అందిస్తున్నారని గుర్తు చేశారు. మును పెన్నడూ లేని విధంగా కళాకారులకు గుర్తిం పునిచ్చిన ముఖ్యమంత్రి ఆదరాభి మానాలను ఎన్నటికీ మరువలేని అన్నారు. లక్ష్మీనారా యణ స్వామి ఆలయ ప్రాంగణంలో కళాకా రులకు గుర్తింపు కార్డులు అందించటం ఆనందంగా ఉందని తెలిపారు. ఆముదాల వలస శ్రీశ్రీ పాలపోలమ్మ నాయి బ్రాహ్మణ సేవా సభ్యులు, కార్యక్రమంలో ఆమదల వలస సంఘ సభ్యులు, ముంగిటి శ్రీనివాస్ రావు. చింతలపూడి అప్పలసూరి, బలగ చిట్టయ్య, చింతలపూడి మల్లేష్, అవిడి శ్రీను, యలమిల్లి అప్పారావు, ఇతర సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శిగా చొడవరపు



విశాలాంధ్ర-కొత్తూరు : బిజెపి రాష్ట్ర కిసాన్. మోర్చ కార్యదర్శిగా కొత్తూరుకు చెందిన చొడవరపు గోవిందరావును ఆ పార్టీ రాష్ట్ర విభాగం నియమించింది. నూతన కమిటీ జాబితాను రెండు రోజులక్రితం విడుదల చేసింది. బిజెపిలో గోవిందరావు చురుకైన నాయకునిగా గత కొన్నేళ్లుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పార్టీలో వివిధ విభాగాల్లో పదవులను నిర్వహించరు కోవిడ్ విపత్తు సమయంలో అన్న సమారాధన ,బాధితులకు తోడ్పాటును కూడా చొడవరపు అందించి పలువురు మన్న న్నాలు పొందారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర-మందస: కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రధాన మంత్రి మోడీ సంతకంతో ప్రశంస పత్రాలను అందుకున్నారు. బాడ శ్రీకాంత్, గండేటి పుణ్యవతి, దట్టి సుస్మిత, వల్లభ, శ్రీజా, పవిత్ర, కోనారి గిరి, తెలుకుల హర్షిణీలను ప్రధానోపాధ్యాయులు సుందర్ సాల్మన్, సిబ్బంది అభినందించారు. వీరికి కోచ్‌గా ఎస్.నారాయణ రావు, ఎస్.ఎ మ్యాథ్స్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.అప్పారావు, ఎన్.కరుణాకర్, ఎస్.నారాయణరావు, పి.చంద్రశేఖర రావు, కె.వెంకటరమణ, ఆర్.చంటిబాబు, ఎస్.విజయ్, వై.తులసిదాస్, జ్యోత్స్న, ఇందిరా, జయరాంలు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకు వద్ద సినీ ఫక్కీలో చోరీ

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ యూనియన్ బ్యాంకు వద్ద సినీ ఫక్కీలో శుక్రవారం చోరీ జరిగింది. ద్విచక్ర వాహనం డిక్కీలో ఉన్న రూ. 20 వేల రూపాయలు,విలువైన పత్రాలను దొంగలు పట్టుకుపోయారు. బాధితులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కాశీబుగ్గకు చెందిన మన్మధ రావు యూనియన్ బ్యాంక్ వద్ద రూ. 20 వేలు విత్ డ్రా చేసుకొని తన ద్విచక్ర వాహనం డిక్కీలో పెట్టి మరలా బ్యాంకు లావాదేవీల పై వెళ్ళగా డిక్కీలో ఉన్న నగదును గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు నెంబరు ప్లేట్ లేని వాహనంలో వచ్చి నగదును దొంగిలించారు. అదే తరహాలో కాశీబుగ్గకు చెందిన మరో వ్యక్తి ఎం ప్రకాశరావు ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి టిఫెన్ దుకాణం వద్దకు వెళ్ళేసరికి ఇంతలో డిక్కీలో ఉన్న విలువైన పత్రాలు, బ్యాంకు పాస్ పుస్తకాలు దొంగిలించారు. ఇదిలా ఉండగా కాశీబుగ్గ కు చెందిన వ్యక్తి తన వాహనంలో రూ. 1.10 లక్షలు, బంగారం చైన్ దొంగిలించారని పోలిసులకు పిర్యాదు చేశారు. పూర్తి వివరాలు అడగడంతో ఆయన వెళ్ళి పోయినట్లు పోలీసులు చెబుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ పోలీసులు తెలిపారు.

కుంట్టిభద్రలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం కుంట్టిబద్ర గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసు వర ప్రసాద్‌రావు పాల్గొని వైద్య సేవలు, అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటుచేసిన పోష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.

ఖ్యాతి ఓల్డేజ్ హోంను సివిల్ జడ్జి సందర్శన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా సూచనల మేరకు శుక్రవారం కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసి నాయుడు జిల్లా కోర్టు వెనుక వైపు ఉన్న ఖ్యాతి ఓల్డ్ ఏజ్ హెూమ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బెజ్జపురిపు ఫల్గుణ రావు, గేదెల ఇందిరా ప్రసాద్, ఖ్యాతి ఫౌండేషన్ నిర్వాహకులు శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది ఇందిరా ప్రసాద్ జడ్జి, న్యాయవాది ఫల్గుణ రావు వృద్ధులకు పండ్లు, బియ్యం వితరణ చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజాధనం వృథా

టీడీపీ ఆమదాలవలస నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు వాసుదేవరావు

విశాలాంధ్ర - పొందూరు: జగనన్న ఆరోగ్యసురక్ష పేరుతో వైసీపీ ప్రభుత్వం ప్రజా ధనం వృదా చేస్తోందని టీడీపీ ఆముదాలవలస నియోజకవర్గం బీసీసెల్ అధ్యక్షులు చింతాడ కృష్ణ వాసుదేవరావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా ధనంతో జీతాలు చెల్లిస్తున్న వలంటీర్లను ఉపయోగించుకుని వైసీపీ పార్టీకి ఈ కార్యక్రమం ద్వారా ప్రచారం నిర్వహించుకుంటున్నారు తప్ప ఈ పథకం ప్రజలకు ఏమాత్రం ఉపయోగకరం కాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి అన్ని మందులను, సిబ్బందిని అందుబాటులో ఉంచి పేదలకు మెరుగైన వైద్యసేవలు అం దించవచ్చని కాని ఆసుపత్రులలో మందులు ఉంచక సిబ్బందిన నియమించక వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో హడావుడి చేసున్నారు తప్ప ఎటువంటి ప్రయోజనం లేదన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-గార : విద్యుత్ వినియోగంపై పెంచిన సర్దుబాటు చార్జీలను వెంటనే ఉపసంహరించకుంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని, ప్రజలే ప్రభుత్వాలపై తిరగబడి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి విమర్శించారు. రాష్ట్ర సిపిఐ పిలుపులో భాగంగా షాక్ కొడుతున్న కరెంటు చార్జీలను వ్యతిరేకించండి కార్యక్రమాన్ని శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని పాత బస్టాండ్ లో కరపత్రాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. పాత బస్టాండ్ లో ఉన్న పొట్టి శ్రీరాములు పెద్ద మార్కెట్ కలాసిలకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరెంటు చార్జీల పెంపుదలలో ఉన్న మోసాన్ని శ్రీరామ్మూర్తి తెలియపరిచారు. నిరుపేదల జీవితాల్లో విద్యుత్ చార్జీల భారం చెమ్మచీకట్లు కమ్ముకుంటున్నాయని అన్నారు. ఈ విధానాన్ని వ్యతిరేకించకుంటే రానున్న రోజుల్లో స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలను ముంచేస్తారని ఆరోపించారు. మళ్లీ వీధిలైట్లు కింద చదువుకునే రోజులు దాపురిస్తాయన్నారు. వ్యవసాయ, ఆరోగ్య, పారిశ్రామిక, విద్యాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశంగా అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ముక్తకంఠంతో ఖండించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. తక్షణమే పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు ఉపసంహరించుకోకుంటే మరిన్ని ప్రజా ఉద్యమాలను చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి డోల శంకరరావు, ఏఐటీయుసీ జిల్లా గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు గుడ్ల రామకృష్ణ, కళాసీలు సింధు దాలి నాయుడు, ముద్దాడ రాము, బొచ్చెన సత్యం, నగరాపు జగ్గారావు, పెద్దింటి లక్ష్మణరావు, చల్లా శాంతారావు, నక్క గుసయ్య, తోనంగి అప్పారావు పందిరి రాము, పంగ లక్ష్మీనారాయణ, పట్నాన చిన్న తదితరులు ఉన్నారు.

ఆధునిక వసతులతో ప్రజా వైద్యం : మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఆధునిక వసతులతో ప్రజా వైద్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చామని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్థానిక ఎస్వీడీ కన్వెన్షన్ సెంటర్‌లో కిల్లి పాలెం 2 గ్రామ సచివాలయానికి సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు. అలానే గ్రామాలలో వైద్య సేవలు అందుతున్న తీరు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది బాగా పనిచేస్తేనే ప్రభుత్వానికి పేరు వస్తుందని, కరోనా వేళల్లో సైతం వైద్య ఆరోగ్య సిబ్బంది నిబద్ధతో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. తాను కూడా కరోనా సోకిన వెంటనే ప్రభుత్వాస్పత్రిలో అడ్మిట్ అయి చికిత్స పొందానని, ప్రజా వైద్యంపై నమ్మకం పెంపొందించేందుకే అలా చేశానని అన్నారు. ఇవాళ విద్య, వైద్య రంగాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు మరే రాష్ట్రంలోనూ ఇవ్వడం లేదని,అంత బాగా సంబంధిత రంగాల ఉన్నతికి కృషి చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ పేదలకు వైద్యాన్ని చేరువ చేసేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేశామని, అలానే పట్టణ ప్రజల కోసం అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, పట్టణ వైఎస్సార్సీపీ నేతలు మండవిల్లి రవి కుమార్, కొండల గణేష్, బరాటం సంతోష్, అప్పన్న స్వామి, పూడి కమల, ఆశా దీపిక తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనకు సంఘీభావం ప్రకటిద్దాం

విశాలాంధ్ర-పలాస: పాలస్తీనకు సంఘీభావం ప్రకటిద్దామని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. శుక్రవారం కాశీబుగ్గ సూదికొండలో పాలస్తీన్‌కు సంఘీభావంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరిక్ సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయల్ పాలస్తీన్‌ను దురాక్రమణలకు గురి చేస్తుందని, దీనిని ఖండించాలని కోరారు. ఇజ్రాయల్ జరుపుతున్న వరుస దాడులను ఐక్యరాజ్య సమితి ఖండించిందని గుర్తు చేశారు. గాజాలో పసిపిల్లలకు ఆహారం, వైద్యం, పాలు అందడంల లేదని, దీనివలన చాలా మంది మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఇలాంటి దిగ్బంధనలు నేరమని, చట్టవిరుద్ధమని అన్నారు. పాలస్తీన భూభాగంలో ఇజ్రాయల్ చొచ్చుకొని వచ్చి వారిని అక్కడ నుంచి తరిమేస్తూ నిరాశ్రయులుగా చేసి వారి భూభాగాలు ఖాళీ చేయించి శరణార్థులుగా మార్చారని అన్నారు. అంతర్జాతీయ సమాజం ఇలాంటి దుక్రమణలను ఖండించాలని, బాధితులుగా ఉన్న పాలస్తీనకు అండగా ప్రపంచ దేశాలు నిలబడాలని పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా కన్వీనరు జుత్తు వీరాస్వామి, కో కన్వీనరు కూర్మారావు, జిల్లా ఉపాధ్యక్షులు మామిడి భీమారావు, పివోడబ్ల్యు జిల్లా అధ్యక్షరాలు బదకల ఈశ్వరమ్మ, అరుణోదయ జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు, పిడిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్, సవర బంగ్లాకుమార్, సరస్వతి, షన్ముఖరావు, ఆనందరావులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని ఖరారు చేస్తూ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ఉత్తర్వులు విడుదల చేశారు. శ్రీకాకుళం జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలకు పేడాడ సారథ్యం వహించారు. సీనియర్ పాత్రికేయునిగా, ప్రజాసంఘాల నాయకునిగా, ఏపీసీఎల్సి అధ్యక్షునిగా, నౌపడా గుణుపూర్ రైలు ఉద్యమ పోరాట కమిటీ నాయకుడిగా, అభ్యుదయ రచయితగా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయి. ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో పనిచేసి 2010లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో ధర్మాన ప్రసాదరావు ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. అప్పటినుండి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న పేడాడ ఇటీవల మూలపేట పోర్ట్ రైతాంగం కోసం పోరాటం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా మాత్రమే ఈ దేశంలో అభివృద్ధి ,సుస్థిరత సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయ పడుతున్నారు. తనకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన జాతీయ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియ జేశారు. గతంలో డిసిసి అధ్యక్షులుగా పనిచేసిన వ్యక్తుల ఆదర్శలతో పార్టీ నిర్మాణానికి అందర్నీ కలుపుకుంటూ ముందుకు వెళ్తానని ఆయన మీడియాతో అన్నారు. పరమేశ్వరరావు నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నట్లు ఇచ్చాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామ సచివాలయం పరిధిలో బెజ్జిపుట్టుగ పంచాయితీ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, సీనియర్ వైద్యుల నుండి ఉచిత సంప్రదింపులు, ఉచిత మందులు పంపిణి చేశారు. వైసీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్ చేతులు మీదుగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ సంక్షేమంసు పరిపాలన, అభివృద్దే లక్ష్యంగా పరిపాలన సాగుతుందని అన్నారు. అలాగే ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఆంధ్రప్రదేశ్ పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. జగనన్న ప్రభుత్వం కేంద్రీకృత సుపరిపాలన ప్రయోజనాలు, సంక్షేమ పథకాలను ప్రజల గడప వద్దకే చేరుస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంతో ప్రజారోగ్యంపై దృష్టిసారిస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపడుతోందని అన్నారు. ప్రతి కుటుంబంలోని పెద్దలు,మహిళలు, పిల్లల ఆరోగ్య భద్రతకు జగనన్న ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో వైద్య సిబ్బంది, ప్రతి పౌరుడి ఇంటి వద్దనే సీనియర్ వైదులతో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా చికిత్స మందులు అందజేయనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిది కడియాల ప్రకాష్, ఎంపీడీవో పిల్ల సూర్యనారాయణ రెడ్డి,సర్పంచ్ ఎస్వీ నారాయణ స్వామి, దూగాన భద్రాచలం, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, ఏఎంసీ చైర్మన్ యలమంచి నీలయ్య, మండల కోప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, ఎస్వీ ప్రవీణ్, దూగాన మోహన్ రావు,పంచాయతీ కార్యదర్శి చిన్నారి, వైద్యులు, సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పేడాడ

విశాలాంధ్ర-టెక్కలి : శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా టెక్కలికి చెందిన పేడాడ పరమేశ్వరరావును పార్టీ అధిష్టానం నియమిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న ఈయనను జిల్లా కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను పార్టీ అప్పగించారు. జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలకు పేడాడ సారథ్యం వహిస్తూ, సీనియర్ పాత్రి కేయునిగా, ప్రజాసంఘాల నాయకునిగా, ఏపీసీఎల్సీ అధ్యక్షునిగా, నౌపడ - గుణుపూర్ రైలు ఉద్యమ పోరాట కమిటీ నాయకుడిగా, అభ్యుదయ రచయితగా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి పేడాడ అని,ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం నుంచి ఆపార్టీలో పని చేసి 2010 లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో ధర్మాన ప్రసాదరావు ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారని అప్పటి నుంచి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న పేడాడ ఇటీవల మూలపేట పోర్ట్ రైతాంగం కోసం పోరాటం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ ద్వారా మాత్రమే ఈ దేశంలో అభివృద్ధి, సుస్థిరత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. తనకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన జాతీయ రాష్ట్ర కాంగ్రెస్ నాయక త్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. గతంలో డీసీసీ అధ్యక్షు లుగా పని చేసిన వ్యక్తుల ఆదర్శలతో పార్టీ నిర్మాణానికి అందర్నీ కలుపుకుంటూ ముందుకు వెళ్తానని ఆయన అన్నారు.పరమేశ్వర రావు నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర సేవలు గొప్పవి

విశాలాంధ్ర- ఇచ్ఛాపురం : పాఠక ప్రియులకు అవసరమైన సాహిత్య సాంస్కృతిక చారిత్రాత్మక విప్లవ స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలు చిన్నారులు గృహిణులు, వృద్ధులకు అవసరమైన ఆసక్తికరమైన కథలు, కవితలు గృహ వాస్తు చిట్కాలు తదితరాలకు సంబంధిన రచనలతో పాటు ఇతర పుస్తకాలు చేరువగా అందించే విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారి సంచార పుస్తకాలయం సేవలు చాలా గొప్పవని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు రేవాడ దేవరాజు అన్నారు. శుక్రవారం పట్టణానికి చేరుకున్న సంచార పుస్తకాలయాన్ని న్యాయవాది నాగరాజ్మా పాత్రో , మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి కోట రామారావులతో కలిసి ప్రారంభించారు. సుదీర్ఘ కాలంగా సంచార పుస్తకాలయం

ద్వారా విశాలాంధ్ర సేవలు కొనసాగిస్తుండటం అభినందనీయమని, పాఠకులు ఇటువంటి గొప్ప అవకాశం వదులుకోరాదని, పుస్తక పఠనంతో విజ్ఞానం సాధ్యమని, విద్యార్థులు యువత సదావకాశాన్ని వినియోగించుకోవటం ఉత్తమం అని అన్నారు. సంచార పుస్తకాలయ నిర్వాహకులు నజీర్ ఖాన్ బార్ అసోసియేషన్ అధ్యక్షునికి ప్రత్యేక పుస్తకాన్ని అందజేసారు.

మాతృ మరణాలు జరగకుండా పగడ్బంది చర్యలు

జాయింట్ కలెక్టర్ ఎం నవీన్‌లి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: మాతృ మరణాలు జరగకుండా పగడ్బంది చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మాతృ మరణాలు నివారణ కార్యక్రమంపై ఆయన శుక్రవారం వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. మాతృ మరణాలు జరగకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే వైద్యులు పగడ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. మాతృ మరణాలు లేకుండా దృష్టి సారించాలని, ప్రమాద పరిస్థితిలో ఉన్న వారిని ఆలస్యం చేయక సరైన సమయం లో దగ్గరలో ఉన్న ఉన్నత స్థాయి ఆసుపత్రికి రిఫర్ చేసి ప్రమాదకర పరిస్థితి నుండి రక్షించ గలగాలన్నారు. రక్తహీనత తలెత్తకుండా ముందుగానే గర్భిణీలలో అవగాహన కల్పించాలని చెప్పారు.అలాగే శిశు మరణాలపై కూడా అప్రమత్తంగా ఉండాలి. శిశుమరణాలు జరగకుండా, సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని శిశు మరణాలు నుండి పిల్లలను కాపాడాగాలగాలన్నారు .ఈసమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి శాంతిశ్రీ, అదనపు డిఎంహెచ్ఓ అనూరాధ, వివిధ పి. హెచ్. సి వైద్యద్యాధికారులు, మాతృ మరణాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్ఫోసిస్ పేరిట ఉత్తరాంధ్ర ప్రజలకు జగన్ మోసం

- పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు సరికాదు
- ఇన్ఫోసిస్‌లో పనిచేసేది ఢిల్లీ, హైదరాబాద్, ముంబై, చెన్నై ప్రాంతాల ఉద్యోగులే
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఇన్ఫోసిస్.. ఇన్ఫోసిస్ అంటూ మంత్రి గుడివాడ అమర్ నాథ్ చంకలు గుద్దుకుంటున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఎద్దేవా చేశారు. నగరం లోని హెూటల్ నాగావళిలో శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విశాఖలో ప్రారంభమయ్యే ఇన్ఫోసిస్ లో ఉద్యోగాలు చేసేది స్థానికులు కాదన్నారు. ఇన్ఫోసిస్ ప్రాథమికంగా 1000 మంది ఉద్యోగులతో కార్యకలాపాలను ప్రారంభించ బోతుండగా.. వారంతా ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్ ప్రాంతాలలో పనిచేస్తున్న ఇన్ఫోసిస్ ఉద్యోగులే అన్నారు. ఆ 1000 మంది ఉద్యోగులను ట్రాన్స్ఫర్ పేరిట విశాఖపట్నం తీసుకువస్తున్నారని తెలిపారు. ఉత్తరాంధ్ర పై ఎంతో ప్రేమ ఉన్నట్టుగా చెబుతున్న ఉత్తరాంధ్ర మంత్రులు, ముఖ్యమంత్రి ఇన్ఫోసిస్ పేరిట ఉత్తరాంధ్ర ప్రజలనుమోసం చేస్తున్నారన్నారు. ఈ మోసకారి కార్యక్రమాన్ని, ఈనెల 16న ప్రారంభించేందుకు ఏకంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. చేతనైతే స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్ల చేసుకున్నారని పదేపదే అతనిపై వ్యక్తిగత జీవితంపై దాడి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అతని స్థాయి దిగజారి మాట్లాడుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్ల చేసుకున్నారని విమర్శలు చేస్తుంటే.. ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం ప్రజలకు చెప్పకుండా మూడు రాజధానులు అంటూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టిన మిమ్మల్ని ఏమనాలని బి.వి.రామ్ ప్రశ్నించారు. మీ అసమర్ధ, ప్రజా వ్యతిరేక పాలన కారణంగా "సైకో ముఖ్యమంత్రి "అని ఇప్పటికే ముద్రపడిందన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత విమర్శలు చేసే ముందు మన పరిస్థితి ఏమిటో ఆలోచించుకుని విమర్శలు చేయాలన్నారు. అభివృద్ధి చేయాల్సింది ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని కాదు రాయలసీమ ప్రాంతాన్ని అని రామ్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందిందని.. ఇక్కడ ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పరిక్షించుకుంటే, సుజల స్రవంతిని పూర్తి చేసుకుంటే చాలావరకు సమస్యలు తొలగిపోతాయన్నారు. కానీ రాయలసీమ ప్రాంతం ఇప్పటికీ వెనుకబడి ఉందని కపట ప్రేమ కాకుండా.. నిజంగా పాలకులకు చిత్తశుద్ధి ఉంటే వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుండ అప్పల సూర్యనారాయణ మాట్లాడుతూ.. 22 మంది ఎంపీలను గెలిపించుకున్న వైసిపి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే పరిస్థితి లేదన్నారు. కనీసం రాష్ట్రానికి రావలసిన నిధుల విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాలేకపోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం చేతకాని వైయస్ జగన్ సర్కారు మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్యపెడుతోందన్నారు. విశాఖలో పరిపాలన రాజధాని ఎవరు కోరుకోకపోయినా.. విశాఖ నుంచి పరిపాలన కొనసాగిస్తామంటూ హడావిడి చేస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి నిలిచిపోతుందన్నారు. విలేకరుల సమావేశంలో బోయిన గోవిందరాజులు, కోరాడ హరి గోపాల్, బసవ రాజేష్ రెడ్డి, గాలి వెంకట్ రెడ్డి, బి.యుగంధర్, ఎం.చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండగపూట పస్తులు తప్పదా..?

14 వచ్చిన పేదవాడికి అందని రేషన్ బియ్యం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ప్రతి నెల ఎండీయుం వాహనాలు ద్వారా కార్డుదారులకు ఇళ్లముందుకు తెచ్చి బియ్యం పంపిణీ చేస్తున్నారు. అయితే ఈనెల 14వ తేదీ వచ్చిన ఇప్పటి వరకు కోటబొమ్మాళి మండలంలో సుమారు 70శాతం గ్రామాల ప్రజలకు రేషన్ అందకపోవడంతో వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 17వ తేదీ నుంచి జరగనున్న కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు జరగనున్న దృష్యా, దసర శెలవులకు ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న పిల్లలు ఇంటికి రావటంతో తినడానికి బియ్యం లేక పిల్లపెద్దలతో పస్తులు ఉండాల్సి వస్తుందేమోనని పేద ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీనెల 1వ తేదీనుంచి 10వ తేదిలోగా అందించిన రేషన్‌బియ్యం ఈనెల 14వ తేదీ వచ్చిన ఇప్పటివరకు అందించకపోవడంతో ఈనెల బియ్యం ఇవ్వరేమోనని అలోచన పడ్డారు. కోటబొమ్మాళి మండలంలో 70శాతం మంది ఈ రేషన్ బియ్యంపై ఆదారపడి జీవనం సాగిస్తున్నారు. గతనెలలో తీసుకున్న బియ్యం అయిపోవడంతో ఇప్పటివరకు రేషన్ అందించకపోవడంతో కొందరు కార్డు దారులు పెద్దఇల్లు నుంచి బియ్యం అప్పులు తెచ్చి వండుకోవాల్సి వస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టిపెట్టి వెంటనే రేషన్ బియ్యం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాలకు చెందిన కార్డుదారులు పేర్కొన్నారు. ఈ విషయంపై సీఎస్‌డీటీ కె. రాముకు వివరణ కోరగా ఈనెల 17వ తేదీ వరకు రేషన్ పంపిణీకి సమయం ఉందని అప్పటిలోగా పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు.

రక్తదానం మహాదానం

పవన్‌పుత్ర సేవా సంస్థ వ్యవస్థాపకులు మజ్జి

విశాలాంధ్ర -మందస : రక్తదానం మహాదానమని ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పవన్‌పుత్ర సేవా సంస్థ వ్యవస్థాపకులు మజ్జి భాస్కరరావు అన్నారు. శుక్రవారం పలాస మండలం గంగువాడ గ్రామానికి చెందిన పైల మోహనరావు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనకు అత్యవసరంగా రక్తం కావాలని సమాచారం రావడంతో మజ్జి భాస్కరరావు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు తక్షణమే తమ సంస్థకు సంప్రదించాలని అన్నారు. 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులు అత్యవసర సమయాల్లో తప్పనిసరిగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాను ఇప్పటికీ 20 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు.

చదువును మించిన ఆయుధం లేదు

- లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించే దిశగా కృషి చేయాలి
- తల్లిదండ్రుల పట్ల గౌరవభావంతో మెలగాలి
- ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల్లో ప్రముఖ వైద్యులు దానేటి శ్రీధర్

విశాలాంధ్ర-అరసవల్లి: చదువును మించిన ఆయుధం లేదని చదువుతోపాటు జ్ఞానం, జ్ఞానంతో పాటు వచ్చే సంస్కారం ఉన్నత స్థానాలకు తీసుకువెళుతుందని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ సమాజాన్ని మార్చడానికి చదువు ఒకటే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ అబ్దుల్ కలాం సాధించిన విజయాలే చదువు విలువని తెలిపేందుకు నిదర్శనం అన్నారు. అననుకూల పరిస్థితుల్లో ఏ వసతులు లేని సమయంలో బాల్యం నుంచి విద్య పూర్తయ్యే వరకు అనేక కష్టాలు పడి ఉన్నత చదువులు అభ్యసించారని వివరించారు. అందుకే చదువును ఎవరు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. చదువుకునే సమయంలో సమయాన్ని వృథా చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల పట్ల గౌరవభావంతో మెలగాలని కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయులను కూడా కుటుంబ సభ్యులు లాగే భావించాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచాన్ని శాసించే దిశగా మహిళలు ఎదుగుతున్నారని ఆ విధంగా ప్రతి బాలిక ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలి అన్నారు. ఇప్పటికే దానేటి శ్రీధర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 20 లక్షల రూపాయల ఫండ్ తో పేద విద్యార్థులకు చేయూతని అందిస్తున్నామని వివరించారు. కళాశాలలో ఏ అవసరమైన తనను నేరుగా కలవచ్చని అధ్యాపకులకు, విద్యార్థులకు భరోసా ఇచ్చారు. అనంతరం డాక్టర్ దానేటి శ్రీధర్ కు పుష్పగుచ్ఛం అందజేసి సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ సుధా, ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ శంకర్నారాయణ, ఐక్యూ కోఆర్డినేటర్ ఎస్ పద్మావతి, సిహెచ్ కృష్ణారావు, టీ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డాన్సులు, ఆలపించిన సినీ గీతాలు పలువురుని ఆకట్టుకున్నాయి.

విపత్తుల నష్టనివారణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అంతర్జాతీయ వైపరీత్యాల నష్ట నివారణ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ భారీ స్థాయిలో అవగాహన ర్యాలీ నిర్వహించింది. ర్యాలీ జిల్లా రెడ్ క్రాస్ పరిపాలన భవనం నుండి ఏడు రోడ్ల కూడలి మీదుగా సాగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, జిల్లా విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవలు అధికారి మోహన్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్స్, జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ తదితరులు స్లొగన్స్ ఇస్తూ, విపత్తుల నష్ట నివారణ సామాగ్రిని ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జెసి మాట్లాడుతూ జిల్లా విపత్తులకు లోనయ్యే అవకాశం ఉన్న ప్రాంతమని, తుఫానులు, వరదలు, వేడి గాలులు తీవ్రత, కరువు తదితర వైపరీత్యాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని వాటి నుండి రక్షించుకోవడానికి అప్రమత్తత అవసరమని అన్నారు. జిల్లా అగ్నిమాపక అధికారి మోహన్ రావు మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ విపత్తుల ఆపత్కర పరిస్థితుల్లో సేవలు నిరంతరం అందిస్తున్నామన్నారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ జిల్లా రెడ్ క్రాస్ విపత్తులను ఎదుర్కోవడంలో సంసిద్ధత పరుస్తుందని వాలంటీర్లు మాకు బలమని, వారి ద్వారా విపత్తులకు ముందు జరిగినప్పుడు, జరిగిన పిమ్మట వివిధ దశల్లో సేవలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి బి మల్లేశ్వరరావు, బి. చిన్మయ రావు, సమన్వయకర్త కె.సత్యనారాయణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) సిబ్బంది, వాలంటీర్స్, న్యూ సెంట్రల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు, ఎన్టీఆర్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు సిబ్బంది రెడ్ క్రాస్ కుట్టు శిక్షణ మరియు ఎంబ్రాయిడింగ్ విద్యార్థులు, జిల్లా విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షుడు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం మండలం గునుపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన జగనన్న వైద్య శిబిరాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రతీ రోజు లక్షల మంది ప్రజలు ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవలు పొందుతున్నారని,అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తున్నారని తెలిపారు.ఆరోగ్య శ్రీ పథకం కింద సుమారు 3 వేలకు పైగా జబ్బులకు వైద్యం అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ సర్పంచ్ తిర్రి లక్ష్మి నారాయణ ఎంపీటీసీ తిర్రి రాజారావు గ్రామ పెద్దలు నిరంజన్ టీ శ్రీను ఎంపిడిఓ సి హెచ్ ఈశ్వరమ్మ సచివాలయం కార్యదర్శి యదవరాజు అక్కుపల్లి పి హెచ్ సి వైద్యాధికారి దువ్వాడ దివ్య మూత్రపిండాల వైద్య నిపుణులు రంగనాథ రావు రిమ్స్ వైద్యులు విద్యాసాగర్ ,గౌతమి,కంటి వైద్య నిపుణులు డి తరకేశ్వర్ రావు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-మందస : మండలం వీరగున్నమ్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం బ్రెడ్స్ కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు, లంగిక వేధింపుల అంశాలపై సంస్థ మండల కోఆర్డినేటర్ కోరాడ నర్మద వివరించారు. బాలిక చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎర్రన్నాయుడు, ఉపాధ్యాయులు గీత, మహిళా సంక్షేమ అధికారి రోజారాణిలు పాల్గొన్నారు.

మానవహక్కుల చట్టంపై అవగాహన

విశాలాంధ్ర -పలాస : విద్యార్థులు మానవహకుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పలాస జూనియర్ సివిల్ కోర్టు జడ్జి చక్రవర్తి మల్లా అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం పలాస మండల లీగల్ సర్వీస్ అథారిటీ మరియు పలాస బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి పిండి వెంకటరావు, సంయుక్త కార్యదర్శి జి.ఎం.ఎస్ అనిల్‌రాజు, ఉపాధ్యక్షులు ఫయాజ్ హమ్మద్ (ఘని), న్యాయవాదులు రవికుమార్, కోత రజనీకుమార్, దేవరాజు, శ్యామ్, గణేష్, ప్రధానోపాధ్యాయులు చిన్నంనాయుడు, ఉపాధ్యాయులు అప్పారావు, లక్ష్మణరావు, జనార్ధన్, శరత్, మోహనరావులు పాల్గొన్నారు.

కంటిని కాపాడుకోవాలి : పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టి

విశాలాంధ్ర-పలాస: ప్రతీ ఒక్కరు తమ కళ్లను కాపాడుకోవాలని పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు(చిట్టి) అన్నారు. శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పలాస మండలం బ్రాహ్మణతర్లాలో ఏర్పాటుచేసిన డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను ఆరోగ్యవంతులుగా చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమంను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రారంభించారని, దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. శిబిరంలో పాల్గొన్న సుమారు 400 మందికి కంటి వైద్యులు రోణంకి వెంకటరమణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడివో రమేష్‌నాయుడు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, ఇవోఆర్‌డి వైకుంఠరావు, మచ్చ ధనరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాబు అక్రమ అరెస్టుపై ఇంటింటికి తెలియజేసిన మెండ దాసునాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : తెదేపా జాతీయ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసిన వైనాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు ఇంటింటా తెలుగుదేశం క్యాడర్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలియజేసారు. సంతబొమ్మాళిలో మండల తెదేపా ఆధ్వర్యంలో బాబుతో నేను అంటూ ప్రతీ ఇంటిఇంటికి తిరిగి ప్రభుత్వం వైఫల్యాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైల్లో చంద్రబాబు ఆరోగ్యం పై ప్రభుత్వందే భాద్యత అని దాసునాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు జీరు భీమారావు, కార్యదర్శి రెడ్డి అప్పన్న, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మాజీ సర్పంచ్ లు కుచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, ఆరంగి వసంతారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బాడాన రమణమ్మ, మోడీ రామచంద్రరావు, పప్పు కృష్ణారావు, లమత చక్రవర్తి, కర్రి విష్ణుమూర్తి, పంగ అసిరినాయుడు, చల్ల జగ్గారావు, అల్లు రమేష్, కుచెట్టి భానుప్రకాశ్, బెండి అరుణ్ కుమార్, సవ్వాన ప్రసాదరావు, టెక్కలి తెదేపా అధ్యక్షులు బగాది శేషగిరిరావు, నియోజకవర్గముఖ్యనాయకులు, తెలుగుయువత, ఐటిడిపి,కింజరాపు యువదళం ప్రతినిధులు, సభ్యులు మరియు తెదేపా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రవితేజ కనిపించట్లేదు

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి మండలం ఎన్టీఆర్ కాలనీకి చెందిన కాళిదాసు కుమారుడు రవితేజ ఈనెల 9వ తేదీ నుండి కనిపించట్లేదని, 14 సంవత్సరాల రవితేజ ఆచూకీ తెలిసిన వాళ్లు టెక్కలి పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని ఎస్ఐ రామకృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రజల ఆరోగ్య పరిరక్షణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోగల కొత్తపేట గ్రామ సచివాలయ అవరణలో ఎంపీయుపీ పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన విధానం వల్ల ప్రజల్లో పలు రకాల రుగ్మతలు తలెత్తుఉన్నాయన్నారు. అందుకు తగినట్లుగానే వైద్యం పేదలకు అందని ద్రాక్షలా మారిందని దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రజలవద్దకే వైద్యం తీసుకు వచ్చారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తిలారు ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యరాలు డాక్టర్లు డి. నీరజ, మనీష, ప్రీతి, జోత్న, సురేష్, నితీష్‌కుమార్‌లు 391 మంది పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, సర్పంచ్ రామపాత్రుని సావిత్రి, ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఆర్. మధు, ఈవోపీఆర్‌డీ బొడ్డేపల్లి రామారావు, రాష్ట్ర కళింగ కర్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, నాయకుడు పేడాడ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

శర్వాణిలో 'దసరా' సంబరాలు

విశాలాంధ్ర -అరసవల్లి: స్థానిక అరసవల్లిరోడ్‌లో ఉన్న 'శర్వాణి విద్యాలయ' లో దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులలో తెలుగు సంస్కృతి ఉట్టిపడే విధంగా విద్యార్థులు వేద మంత్రాలు ఉచ్ఛరిస్తూ అన్ని తరగతుల విద్యార్థులను ఉపాధ్యాయులను కలిసి ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి విజయానికి సూచిక అని, మనిషిలోని దుర్గుణాలను నిర్మూలించి సద్గుణాలను అవలంభించడానికి హిందూ పండుగలు ప్రేరణ అని మన పండుగలలో అంతరార్థాన్ని గ్రహించి ప్రతి విద్యార్థి సక్రమమైన మార్గంలో జీవన విధానాన్ని కొనసాగించాలని, విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించినందున హర్షం వ్యక్తపరిచారు. హెడ్మాస్ట్రెస్ డా. కె. రేఖ మాట్లాడుతూ శర్వాణిలో నిర్వహించిన ప్రతి కార్యక్రమం విద్యార్థులలో వికాసాన్ని, విజ్ఞానాన్ని, చైతన్యాన్ని, ప్రేరణ కలిగించే విధంగా జరుగుతుందని, పండుగలు మన సంస్కృతిపట్ల ప్రతి విద్యార్థికి అవగాహన కలిగే విధంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కరస్పాండెంట్ ఎ. ఆంజనేయులు, ఎ. రమాలక్ష్మి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సామూహికంగా తూటికాడ కషాయం తయారీ

విశాలాంధ్ర -ఆమదలవలస: మండలంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా చేపేనపేట యూనిట్ పరిధిలో చేపేనపేట, కొరపాం, జి.కె.వలస, నిమ్మతొర్లువాడ గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు చేత వరి పంటలో కషాయాలను తయారు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అయిన నక్క చిరంజీవి మాట్లాడుతూ మా సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులతో వరి పంటలో వచ్చే తెగుళ్ల మరియు పురుగులు నివారణకు సామూహికంగా కషాయాన్ని తయారు చేయిస్తున్నారని అన్నారు. ఈరోజు నిమ్మతొర్లువాడ గ్రామంలో 80 లీటర్ల తూటికాడ కషాయాన్ని తయారు చేయించామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో కషాయాలు పిచికారి చేయడం వలన పురుగులు మరియు తెగుళ్ల ఉధృతి తగ్గుతున్నాయని రైతులు తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అయిన తిరుపతి, లక్ష్మి, కృష్ణవేణి, జానకిరామ్ మరియు రైతులు పాల్గొన్నారు.

పేడాడకు కొత్తకోట శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రణస్థలం: శ్రీకాకుళం జిల్లా నూతన డీసీసీ అధ్యక్షునిగా నియమితులు కాబడిన పేడాడ పరమేశ్వర రావు కి ఎచ్చెర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి. కొత్తకోట్ల సింహాద్రి నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ పాత్రికేయునిగా, రచయితగా, ప్రజా ఉద్యమాలు, ప్రజా సంఘాలు నాయకునిగా పేడాడకి మంచి పేరుందని ఆయన కొనియాడారు.

పేదింటికి వైద్యమే జగనన్న ఆరోగ్య సురక్ష ధ్యేయం

- రాష్ట్ర వైసీపీ యువజన విభాగ్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి నాగ్

విశాలాంధ్ర-పొందూరు : రాష్ట్రంలో ప్రతి పేదింటికి వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ధ్యేయమని రాష్ట్ర వైసీపీ యువజన విభాగ్ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగు అన్నారు మండలం గోరింట పంచాయితీలో నిర్వహించే వైద్యస్విరానికి ఆయన ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ పేదరోగులందరికీ ఇంటి వద్దకి డాక్టర్లను రప్పించి ఉచిత వైద్యాన్ని పరీక్షలతో పాటు మందులు అందించి ప్రతి కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచారని ఆయన అన్నారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా జగనన్న మీకు సేవలు అందిస్తున్నారని మీ బిడ్డ రుణం తీర్చుకోవడానికి అందరూ సమయుక్తమై మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలసిన అవసరం మీపై ఉందన్నారు. ఒకవైపు ప్రజల ఆరోగ్య సంరక్షణ చేపడుతూ మరోవైపు ఆంధ్రప్రదేశ్ను ఆరోగ్య ఆంధ్రగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా తీవ్ర కృషి చేస్తున్న దృశ్య ప్రజలకిచ్చే అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎంతో మంచి ఉద్దేశంతో కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజా క్షేమమే ధ్యేయంగా పనిచేసే వ్యక్తిజగన్మోహన్ రెడ్డి ఒక్కడే అన్నారు. తెలుగుజాతి మెచ్చిన ముఖ్యమంత్రి జాతీయస్థాయిలో ఆదర్శంగా నిలిచారన్నారు. నిరుపేదలకి ప్రభుత్వ ఫలాలు అందించే దశగా పనిచేసే ముఖ్యమంత్రి ప్రతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. వందలాది మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్,ఎంపీపీ కిల్లి ఉషారాణి, జడ్పిటిసి లోలుగు కాంతారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి,పొందూరు పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు,పొందూరు మేజర్ పంచాయితీ సర్పంచ్ అనకాపల్లి గోవిందరావు, రాష్ట్ర వైసిపి వాణిజ్య విభాగ్ ప్రధాన కార్యదర్శి బందారు జై ప్రతాప్ కుమార్, కొంచాడ గిరిబాబు, గోర్ల సూర్యారావు లతోపాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటా 'బాబుతో నేను'

విశాలాంధ్ర-పొందూరు: తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు యువత విభాగ సంయుక్త కార్యదర్శి బలగ శంకర భాస్కర్, జిల్లా టీసీ సెల్ కార్యవర్గ సభ్యులు చింతాడ వెంకట వాసుదేవరావు, ఆమదాలవలస నియోజకవర్గం ఉపాధ్యక్షులు సిపాన శ్రీ రంగనాయకులు, మండల టీడిపి వైస్ ప్రెసిడెంట్ ఎంపీటీసీ ఫోర్ ప్రతినిధి బాడా నా శేషగిరి నాయుడు తో కూడిన తెలుగుదేశం నేతల బృందం మండలంలోని ఇంటింటికి బాబుతో నేనే అనే కార్యక్రమం ముమ్మరంగా సాగించారు. రాపాక, లైదాం, తండ్యం, నందివాడ, కేశవ దాసుపురం గ్రామాల్లో బాబుతో నేను కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ తుగ్లక్ పాలన విధానాన్ని ప్రజలకు వీడమరిచి విపులంగా తెలియజేశారు. రాష్ట్రంలో అడ్డు అదుపులేని విచ్చలవిడితనంతో ప్రవర్తించే పాలకుల తీరునుఇంటింటా ప్రచారం చేశారు. దౌర్జన్యాలకు గుండాయిజానికి ఆంధ్రప్రదేశ్ను కేరాఫ్ అడ్రస్ గా తయారుచేసి భ్రష్టు పట్టించే పాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని ఇంటింటా ప్రచారంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తెలుగు యువత రైతులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాబుతో నేను రచ్చబండ కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు: మండలం బూత్ నెం 49 అల్లాడ పేట గ్రామంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ కింజరాపు సత్యన్నారాయణ ఆధ్వర్యంలో బాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగ బాబుతో నేను అనే(రచ్చ బండ) కార్యక్రమంలో కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

యువత రక్తదానం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తమ సమీప బంధువు వర్ధంతికి ప్రజలకు సేవలు అందించాలనే తలంపుతో కొఠారి గ్రామానికి చెందిన యువత రక్తదానం చేపట్టారు. వివిధ సందర్భాలతో సమయానికి రక్తం అందక వైద్య సేవలు కొనసాగని పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయేవారికి ఉపయోగపడాలనేది తమ తలంపుగా వారు చెప్పారు. గ్రామానికి చెందిన బుడ్డేపు చూడామణి జయలల 3వ వర్ధంతి సందర్భంగా తలసేమియా పిల్లలు, గర్భిణీ స్త్రీల కోసం గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో 55 మంది యువకులు పాల్గొని రక్తాన్ని అందించారు.

ప్రకృతి సేద్యంతో భూసారం పెరుగుతుంది

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం ఎచ్చెర్ల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పంటలకు అవసరమైన ఎరువులను తయారు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది శ్రీదేవి, తులసి, మీన మాట్లాడుతూ రైతులు తో ప్రతిరోజు ప్రకృతి వ్యవసాయ విధానాలను తెలియజేస్తూ జీవామృతం, ఘనజీవామృతం, కషాయాలను వారి క్షేత్రాలలో తయారు చేయస్తున్నామని తెలిపారు. ఘనజీవామృతం తయారు చేయించామని దీనిని నేలకు అందించడం వలన నేలలోని పంటకు అవసరమైన సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది నేల సారవంతంగా మారుతుందనీ అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారానే భూసారాన్ని పెంచవచ్చునని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు నేతింటి చిన్నారావు పాల్గొన్నారు.

చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు

ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి: స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులు దుర్వినియోగం చేసారన్న ఆరోపణలపై రాజమండ్రి జైల్లో ఉన్న తెదేపా జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలోనే విడుదలై కడిగిన ముత్యం లా బయటికి వస్తారని ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాలం అశోక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయం రామయ్యపుట్టుగ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి వచ్చే ఎన్నికల్లో ఏ విధంగా అయినా తెలుగుదేశం పార్టీని ఇరుకున పెట్టాలన్న దురాలోచనతో ఆయనకు వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేయించిందని అరెస్టు చేసి 36 రోజులు గడుస్తున్న సిఐడి వారు అక్రమాలు జరిగినట్లు ఒక ఆధారం కూడా చూపించలకపోయారని ఆయన విమర్శించారు.45 ఏళ్ల రాజకీయ అనుభవం గల చంద్రబాబుకు భగవంతుని ఆశీర్వాదాలు ఉన్నాయని ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని అన్నారు.రాష్ట్ర రాజకీయాలకు జగన్మోహన్ రెడ్డి అనర్హుడని అన్నారు.ఒక ప్రతిపక్ష నాయకుడు అరెస్టు అయితే చంద్రబాబు అరెస్ట్ గురించి తనకు తెలియదు అనడం హాస్యాస్పదమని అన్నారు. కనీస అవగాహన లేని వ్యక్తి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాడని అన్నారు.73 ఏళ్ల వయసు, సుదీర్ఘకాలం రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి,14 సంవత్సరాలు ముఖ్యమంత్రి అనుభవం గల వ్యక్తి ఎన్నో మంచి నిర్ణయాలు తీసుకున్నారని అందులో తప్పుడు నిర్ణయాలుగా అభివర్ణించి దోషిగా జైలులో పెట్టడం తుగ్లక్ పాలనకు నిదర్శనమని అన్నారు.తమ నాయకుడిని జైల్లో పెట్టినా అక్కడి నుండే దిశ నిర్దేశం చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ, యువగలం పాదయాత్ర మరోప్రక్క గ్రాండ్ సక్సెస్ అవ్వటం అలాగే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర సక్సెస్ అవడంతో వైసిపి వెన్నులో వణుకు పుట్టిందని వరదాల మాటున తప్ప ప్రజల్లోకి వెళ్ల లేని పరిస్థితి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని మండి పడ్డారు.ప్రజల అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రతిపక్ష పార్టీ పతనానికి దృష్టి సారిస్తున్నారే తప్ప వేరే దాఖలాలు లేవని అన్నారు.మన రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అని అన్నారు.సగం కూడా అందని సంక్షేమ పథకాలు,అన్ని రకాల ధరలు పెరుగుదల,సామాన్య మానవుడు బ్రతకలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి కోసం మాట్లాడకుండా వ్యక్తిగత దూషనలకు దిగటం, ఏదో సాధించానని పిచ్చిప్రేలాపనలు మానుకోవాలని హితవు పలికారు.ఏది ఏమైనప్పటికీ చంద్రబాబును అరెస్టు చేయడం ఒక తప్పైతే ఆయన ఆరోగ్యం సరిగ్గా చూసుకోకపోవటం మరో తప్పని అన్నారు. చంద్రబాబు అనారోగ్యం బారిన పడితే జైలు గోడలు కూడా తెలుగుదేశం పార్టీని ఆపలేవని ఈ విషయాన్ని గట్టిగా గుర్తుపెట్టుకోవాలని పత్రికల ద్వారా ప్రభుత్వ పెద్దలకు హెచ్చరిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో లోల్ల శ్రీనివాసరావు , మాజీ ఎంపీటీసీ సభ్యుడు విజయ్,పిరియా శివాజీ, ప్రగడ మణి బాబు,పిరియా సత్యం,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

ప్రధానోపాధ్యాయులు చైతన్య

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : విద్యార్థులు చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య అన్నారు. శుక్రవారం తల్లిదండ్రులుసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విద్యాసంత్సరములో నిర్వహించిన రెండవ సమావేశము నిర్వహించామని ఇటీవల నిర్వహించిన ఎఫ్ ఏ టు పరీక్షలలో విద్యార్థులు సాధించిన మార్కులను, గ్రేడ్ లలో వున్నారో చదివి వినిపించారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు అదనపు తరగతులు ఉదయము, సాయంత్రము నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతీ విద్యార్థి రోజు హాజరు అయ్యేటట్లు చూడాలని, టీవి కనెక్షన్ తొలగించాలని, స్మార్ట్ ఫోన్ పిల్లలకు ఇవ్వద్దని, వారికి ఎటువంటి పనులు చెప్పవద్దని, మంచి ఆహారము ఇవ్వాలని సూచించారు. ప్రతి విద్యార్థి రాత్రి 10-00 గంటల వరకు చదివేటట్లు మరియు ఉదయము 5-00 గంటలకు నిద్రలేచి చదివేటట్లు చూడాలని తల్లిదండ్రులను కోరారు. అందరూ పై సూచనలు తప్పక పాటిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, భవాని, లక్ష్మి, తిరుపతిరావు, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, అప్పలరాజు, మార్కండేయులు, గిరి, రోజా, కృష్ణవేణి పాల్గొన్నారు.

జీవిత కాలాన్ని పెంచేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష : వైస్సార్సీపీ నాయకులు

విశాలాంధ్ర-హిరమండలం: జీవిత కాలాన్ని మరింతగా పెంచేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని ప్రతీ ఒక్కరూ సద్వినియోగపర్చు కొని నిండు నూరేళ్ల ఆరోగ్యం గా జీవించాలని మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల వెంకటరామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకటసురేష్ మండల ప్రత్యేక ఆహ్వానితులు, ప్రత్యేక సలహా దారులు తూలుగు తిరుపతి రావు మాస్టర్ లు అన్నారు. శుక్రవారం మండలంలోని రుగడసచివాలయం పరిధిలోని కోమనాపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమన్ని పర్యవేక్షించారు. ఈసందర్భంగా వైస్సార్సీపీ నాయకులు తూలుగు తిరుపతి రావు మాస్టర్, పిఎసి ఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, వైస్సార్సీపీని మండలఅధ్యక్షులు మీసాల రామకృష్ణ లు మాట్లాడుతూ ప్రాథమిక దశ లోనే జబ్బులను తెలుసు కోనేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని ప్రజలు కు ఏ సమయంలో ఏమి కావాలో సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి తెలుసని మళ్ళీ మళ్ళీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ని సీఎం గా ఆశీర్వ దించాలని ఈసందర్భంగా ప్రజలు ను కోరారు,, పేద వాడి ఇంటికే ఉచిత వైద్యమని ఈ రాష్ట్రము అభివృద్ధి ఒక్క జగన్మోహన్ రెడ్డి కె సాధ్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రుగడగ్రామ సర్పంచ్ కొత్రాయి దేవి, సచివాలయం కన్వీనర్ చెంచల రామకృష్ణ, ఎంపీటీసీ ప్రతినిది కరణం గోవిందా రావు కోమనపల్లి సర్పంచ్ పల్లి శారద,,అవలంగి గ్రామ సర్పంచ్ పాండ్రంకి పల్లవి, పి నీల మోహన్ రావు, సచివాలయం కన్వీనర్ లు చెంచల రామకృష్ణ, దేవాది ఇంద్ర కుమార్, సర్పంచ్ సుంకరి కోటేశ్వరరావు, ఎంపీటీసీ తట్ల శంకర్ రావు, యందవ తవిటయ్య, చందకనాగరాజు,సి హెచ్ సింహాద్రి, బూర శ్రీనివాస్, పొట్నూరు సింహ చలం, ఎగువ రుగడ్ రాము, తహసీల్దార్ బి మురళి మోహన్, ఈఓ పి ఆర్డీ ఎస్ వెంకటేశ్వరరావు, వైద్యా ధి కార్లు చల్ల మౌనిక, ఆశ కార్యకర్తలు, ఏ ఎన్ ఎమ్ లు వైద్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం నుండి చంద్రబాబును దూరం చేసేందుకు జగన్మోహన్ రెడ్డి కుట్ర

- మాజీ శాసన సభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-జలుమూరు : ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు పెట్టి 34 రోజులు జైలుకు పరిమితం చేసిన జగన్మోహన్ రెడ్డి కనీసం అక్కడ సదుపాయాలు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేయడం ఒక దుర్మార్గపు చర్య అని, క్రమశిక్షణతో కూడుకున్న ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా దెబ్బ కొట్టి ప్రజాక్షేత్రంలో రానివ్వకుండా ఉండేందుకు జగన్మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని ఆ కోణంలోనే దీర్ఘకాలంగ ఆయనకున్న చర్మ సంబంధిత వ్యాధి కారణంగా ఆయన వేడి నీళ్ల అడిగినప్పటికీ ఈ వైసీపీ ప్రభుత్వం పట్టించుకుండా అని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 40 ఏళ్లకు పైగా రాజకీయ జీవితం 14వ సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసినటువంటి నారా చంద్రబాబు నాయుడు ని అన్యాయంగా అరెస్ట్ చేసి ఎటువంటి సౌకర్యాలు లేకుండా ఇబ్బంది పెడతారా అని, స్కిన్ ఎలర్జీ కారణంగా బాబు ఎక్కువ సేపు వేడి వాతావరణం తట్టుకోలేరని విషయాన్ని జైలు అధికారులకు తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని డిహైడ్రేషన్ గురై అస్వస్థతకు లోను అయినప్పటికీ జైలు అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇటువంటి చర్యలన్నీ తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్లో కావాలనే జరుగుతున్నాయని ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తే అర్థమవుతుందని. నిన్న చంద్రబాబు నాయుడు కి టెస్టులు చేసిన డాక్టర్లు కాకుండా జైలు సూపరిండెంట్ హెల్త్ రిపోర్ట్ విడుదల చేయడం దేనికి సంకేతం అని అన్నారు. చంద్రబాబు నాయుడు ని తక్షణమే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో చేర్పించి ఆయన కోలుకునేంతవరకు ఆస్పత్రిలోనే ఉంచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర రావు, మిరియపల్లి వెంకట అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ గోద్దు చిట్టిబాబు,సీనియర్ నాయకులు, బైరి భాస్కర్ రావు గారు, బగ్గు గోవిందరావు, కింజరాపు రామారావు, బోయిన సతీష్, సరిపల్లి మధు, బలగ ప్రహర్ష, రావాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో మేరీ మాటి మేరీ దేశ్

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో మేరీ మాటి - మేరీ దేశ్ కలశ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. పవిత్రమైన నాదేశం ప్రపంచంలో గొప్పదని, నా దేశ రక్షణలో ఎంతో మంది త్యాగమూర్తులు,సైనికులు పని చేస్తున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు అన్నారు. వారి త్యాగాల ఫలితంగా దేశప్రజలు సుభిక్షంగా వున్నారని వారి త్యాగాలు ఎన్నటికీ మరచిపోమని అన్నారు. ఈసందర్భంగా సైనికుల త్యాగాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. జె. పాపారావు,కె. ఉగాది నాయుడు,జి. విష్ణుమూర్తి,పి.హరి,డి.అనసూయ, కె.కరుణశ్రీ,డి.రమేశ్,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి : మాజీ ఎమ్మెల్యే కలమట

విశాలాంధ్ర-మెళియాపుట్టి : రాజమండ్రి సెంట్రల్ జైలులోనున్న దేశంపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోగ్య విషయంలో ప్రభుత్వం ఆశించిన స్థాయిలో శ్రద్ధ చూపించడంలో ఆలసత్వం కనిపిస్తుందని చంద్రబాబునాయుడు ఆరోగ్యానికి ఏమైనా జరిగితే దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించ వలసి ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అన్నారు. బాబుతో మేము అనే కార్యక్రమంలో భాగంగా మెళియాపుట్టి మండలంలో గల శేఖరపురం గ్రామంలో శుక్రవారం నాడు ఇంటింటికి కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టి నేటికీ 34 రోజులు గడుస్తున్న వివిధ ఆరోపణలు, కేసుల సాకుతో వాయిదాల మీద వాయిదాలు వేయిస్తూ ఇబ్బందు లకు గురిచేస్తున్నారని, స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న చంద్రబాబునాయుడుని వారి యొక్క ఫ్యామిలీ డాక్టర్ తో కాకుండా వేరే డాక్టర్లతో చూపిస్తూ ఉండడం వల్ల ఆయన ఆరోగ్యం రోజురోజుకి ఇబ్బందులకు గురవుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం, జైలు సిబ్బందిలు మెరుగైన వైద్యసేవలు అందించే దశగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించి వైద్యసేవలు అందించాలన్నారు. అలాగే గ్రామస్తులతో వివిధ అంశాలు మాట్లాడారు. ఈ సందర్భనలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ తోపాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భాస్కర్ గౌడ, వసంత్, పరమేశ్వర్ రెడ్డి, విష్ణుపండ, బస్వ భాస్కర్ రావు, బి. లలితకుమారి, సయ్యద్ సిలార్, భాస్కరరావు, కృష్ణారావు, మోహనరావు, ఏ. శ్రీను, పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులున్నారు.

వికేంద్రకరణకు మద్దతుగా ప్రత్యేక పూజలు

విశాఖ పరిపాలన రాజధానిగా కావాలని నినాదాలు

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి మండలం రావివలస గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ ఎండల మల్లికార్జున స్వామి ఆలయంలో నాన్ పొలిటికల్ జేఏసీ ఛైర్మెన్ హనుమంతు లజపతిరాయ్ ఆధ్వర్యంలో పరిపాలన వికేంద్రీకరణ మద్దతుగా విశాఖ రాజధాని కావాలని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టెక్కలి నియోకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ వాణి తమ పూర్తి సంఘీభావం తెలిపి పుజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణ వలన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనకు మద్దతుగా పరిపాలన వికేంద్రీకరణ వలన రాష్ట్ర అభివృద్ధి ఎలా సాధించవచ్చో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిపాలన వికేంద్రీకరణానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు మద్దతు తెలుపుతూ భాగస్వామ్యులం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాలకృష్ణ, ఆలయ కమిటీ ఛైర్మెన్ సుధాకర్, దువ్వాడ. హైందవి మోహన్, పిఎసిఎస్ అధ్యక్షులు సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు హరి, వైస్ ఎంపీపీలు రమేష్, కిషోర్, ఎంపీటీసీలు ఉదయ్, ఫాల్గుణ, రాజేష్, సర్పంచులు వెంకీ నాయుడు, తుంటి జగ్గారావు, మోహన్ రెడ్డి, రాకేష్, లోకేష్, సుధా, ఎక్స్ పిఎసిఎస్ అధ్యక్షులు జోగారావు, నాయకులు ఆంజనేయులు, శిమ్మన్న, శ్యామల రావు, జేఏసీ సభ్యులు రామారావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన గాలి ఎంత అవసరమో నీరు అంతే అవసరం

- జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీటి కొళాయి

- స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : స్వచ్ఛమైన గాలి ఎంత ముఖ్యమో స్వచ్ఛమైన నీరు అంతే అవసరం అని ఆంధ్రప్రదేశ్ శాసన సభపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. నెల్లిపర్తి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శంఖు స్థాపనలు చేశారు. సుమారు 79 లక్షల నిధులతో నెల్లిపర్తి మరియు ఆ పంచాయతీ పరిధిలోని గోల్లపెట గ్రామాలలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు జల జీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నేల,గాలి,నీరు అనేవి జీవజాతి మనుగడకు అత్యంత ఆవశ్యక మైనవ న్నారు. భూమి అంతర్భాగంలో ఉన్న నీటి వనరులను ప్రాధాన్య క్రమంలో రక్షించు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వైస్ ఎంపీపీ మాన కొండ దనలక్ష్మి స్థానిక సర్పంచ్ మాను కొండ వెంకటరమణ,పి ఎ సి ఎస్ అద్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, చిలకలపల్లి సురేష్, సోమరాజు తేజ,తిర్లంగి రామారావు తదితర వైయస్సార్ పార్టీ నాయ కులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలు నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు - సిబ్బందిపై డీసీహెచ్ఎస్ ఫైర్

విశాలాంధ్ర-పొందూరు: వైద్య సేవలు అందించడంలో తమాషా చేస్తున్నారా? ఎన్నిసార్లు హెచ్చరించినా ఏమిటి ఈ నిర్లక్ష్యం, ఎవరు చేయవలసిన పనులు వారు చేయాలి తప్పా, ఎఫ్ ఎన్ ఓ లచే ఇంజక్షన్లు చేయించి విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చూపడంలో ఆంతార్యమేమి టని పొందూరు సీహెచ్సీ సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని డీసీహెచ్ ఎస్ డాక్టర్ జె. బాస్కరరావు హెచ్చరించారు. శుక్రవారం ఆసుపత్రిలో విచారణ జరిపారు. 15 రోజుల క్రితం జి. సిగడాం మండలం చెట్టుపొదిలాం గ్రామానికి చెందిన పాముకాటు బాదితునికి చికిత్స చేయకుండా శ్రీకాకుళం పంపించి వేయడంతో మార్గమధ్యలోనే మృతిచెందాడు. దీనిపై పాముకాటు బాధితుడి కుటుంబ సభ్యులు డీసీహెచ్కి, జిల్లా ఉన్నతాధికారులకు పొందూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామదాస్, సిబ్బందిపై ఫిర్యాదుచేస్తారు. దీనిపై శుక్రవారం బాదితులతో చర్చించా రు. ఎఫ్ఎన్ ఓ లతో ఇంజక్షన్లు చేయించవద్దని హెచ్చరించినా సిబ్బంది పట్టించుకోవడంలేదని. ఇటీవల పొందూరుకు చెందిన రోగికి ఎఫ్ ఎన్ఓ ఇంజక్షన్ చేయడంతో నరాల సమస్య తలెత్తిందని, దీనిపై విశాఖలో నరాల నిపుణులతో చికిత్స నిర్వహించుకోవాల్సివస్తోందని ఫిర్యాదు వచ్చిందని దీనిపైనా విచారణ జరిపామన్నారు. వీటిపై సూపరింటెండెంట్, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలకుఅధికారులకు నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -ఇచ్ఛాపురం : రాష్ట్రంలో ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించేందుకు కలలుగన్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, వై.సి.పి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అందివ్వడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే వై.సి.పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిరియా సాయిరాజ్ అన్నారు. శుక్రవారం కేశుపురం గ్రామంలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సర్పంచ్ గుజ్జు డిల్లీరావు పర్యవేక్షణలో నిర్వహించిన వైద్య శిభిరాన్ని సందర్శించిన సాయిరాజ్ మాట్లాడుతు ప్రజలకు ఉచిత వైద్యపరీక్షలు, సీనియర్ వైద్యుల ఉచిత సంప్రదింపులు, ఉచిత మందులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితిని ప్రభుత్వం విజయవంతంగా ఎదుర్కొందని, వీటన్నింటికీ ర్యాష్ట ప్రభుత్వం సుశిక్షితులైన వైద్య సిబ్బందితో కూడిన బృంధాలను సిద్ధం చేసిందని, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది వారికి సహాయపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీపి బోర పుష్ప, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పొరేషన్, సీడాప్ ఛైర్మన్లు దుక్క లోకేశ్వర రావు, సాడి శ్యామ్‌ప్రసాద్, వైస్ ఎమ్పీపిలు దువ్వు వివేకానంద, దున్న గురుమూర్తి, సల్ల దేవరాజ్, కారంగి మోహన్ రావు, నీలాపు చంద్రయ్య, రాంపత్ని చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో : ఐ.పి.ఎం. 4

ప్రతీ కుటుంభ సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : నియోజకవర్గంలో గడప-గడపకు మన ప్రభుత్వం 265వ రోజు కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలో అరకభద్ర గ్రామ సచివాలయం పరిధి టి.బరం పురం పంచాయితీలో నిర్వహించారు. సర్పంచ్ కారంగి త్రినాథ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎమ్పీపి బోర పుష్ప, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పొరేషన్, సీడాప్ ఛైర్మన్లు దుక్క లోకేశ్వర రావు, సాడి శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొని ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ విధనాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి చేపడుతున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇప్పటి ప్రభుత్వానికి గత ప్రభుత్వం పాలన వ్యత్యాసాలు వివరించారు. ప్రజల ఇళ్ళ దగ్గరకు వలంటీర్లను పంపి సమ్యలను నమోదు చేసి సచివాలయాల ద్వారా పరిష్కరించే చర్యలు చేపట్టడం జరగుతుందని, ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకొని, అక్కడికి అక్కడే పరిష్కరించే దిశగా గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలు గమనించి ప్రభుత్వానికి అండగా ఉండాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కంచిలి ఎమ్పీపి పైలా దేవదాస్, ఏ.ఎం.సి ఛైర్మన్ ఎన్. బాబురావు, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖర్, ఆశి పురుషోత్తం, వైస్ ఎమ్పీపి దున్న గురుమూర్తి, కారంగి మోహన్ రావు, ఉప్పాడ రాజు, నర్తు ప్రసాద్, దక్కత నూకయ్య, తిప్పన నాగరాజు, రాంపత్ని చిట్టిబాబు, పలువురు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సోంపేటను కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఏకగ్రీవంగా కోరారు. సలహా మండలి అధ్యక్షులు కర్రి కామేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం వ్యవసాయ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ యశోద, అసిస్టెంట్ డైరెక్టర్ జగన్మోహనరావు, వ్యవసాయాధికారి నర్సింహమూర్తి, పలువురు అధికారులతో కూడిన ఈ సమావేశంలో వర్షాభావ పరిస్థితులు, పంటల నష్టం మొదలైన అంశాలను చర్చించారు. వచ్చే రబీ సీజన్‌కు రైతులకు రాయితీపై విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. సుడిదోమ తీవ్రత, తక్షణ నివారణ చర్యలు గురించి ఏడీ వివరించారు. పశువైద్యాధికారి శిరీష మాట్లాడుతూ పశువులకు అనారోగ్య సమస్యలు ఉన్న యెడల 1962 నెంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. బెంకిలి, రుషికుద్ద గ్రామాల పరిధిలో ఎత్తిపోతల పథకాలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఉద్యాన శాఖ అధికారి బి.మాధవిలత, నీటిపారుదల శాఖ అధికారి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనేక మంది వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వందలాది మంది హాజరై వివిధ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ డాక్టర్ దాసు మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి ఉచితంగా వైద్యం అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ ఇటువంటి విశిష్టమైన కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు. వైద్యుల సూచనల మేరకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా తగు విధంగా మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపీటీసీ దున్న మాధవరావు, గూడ తాతారావు, లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఈ శ్రమ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో గల అసంఘటిత రంగ కార్మికులు ఈ శ్రమ పోర్టల్ నందు నమోదు చేసుకోని సంబంధిత ప్రయోజనాలు పొందాలని సహాయ కార్మిక కమిషనర్ జి.ఎల్లాజీ రావు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వ్యవసాయ రంగ కార్మికులు, ఆశా వర్కర్స్, వలస కార్మికులు, ఇళ్ళలో, దుకాణాలలో పని చేయు కార్మికులు, కొరియర్ బాయ్స్, తోపుడు బండి వర్తకులు, మత్స్య కార్మికులు, పాల వ్యాపారులు, చేతి వృత్తివారు, భవన మరియు ఇతర నిర్మాణరంగా కార్మికులు, ఎన్ఆర్ఈజి యస్ కార్మికులు, వయస్సు 16 నుండి 59 సం:ల వయస్కులు ఈ పథకమునకు అర్హులని,ఈ గ్రామ్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి రుసుము చెల్లించనక్కరలేదని ఉచితముగా నమోదు చేసుకోవచ్చని,అర్హులైనవారు ఈ పథకంలో సమీప సి యస్ సి సెంటర్ను మరియు పోస్ట్ ఆఫీసు, గ్రామ, వార్డ్ సచివాలయాలు లేదా ఈ శ్రామ్ పోర్టల్ డౌన్ లోడ్ చేసుకొని స్వయముగా తమ వివరాలను నమోదు చేసుకొనవచ్చని,ఈ పథకం లో నమోదు కొరకు ఆధార్ కార్డ్, బ్యాంక్ అక్కౌంట్ నెంబర్, ఐఎఫ్ యస్ఐ కోడ్ , సెల్ ఫోన్ నెంబర్ ఇవ్వాలని,అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రత కొరకు అందించే ఆర్ధిక సహాయము కార్మికులు,నామిని అక్కౌంట్ నకు నేరుగా జమ చేయబడునని, నమోదు చేసుకొన్న వారికి ప్రమాద భీమా మరియు ప్రమాద అంగవైకల్య సహాయము కూడా అందించబడుని తెలియజేశారు.

నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం పొత్రఖండ పంచాయతీ కేశుపురం గ్రామంలో యువసూర్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 మంది నిరుపేదలకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ట్రస్టు ఛైర్మన్, న్యాయవాది ఎం.రాంబాబు, మాజీ సర్పంచ్ ఖగేశ్వరరావు చేతుల మీదుగా సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణికంత, బాలు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనజీవామృతంతో పంటకు మేలు

విశాలాంధ్ర-సోంపేట : ఆరోగ్యకరమైన దిగుబడులకు, పంట ఉత్పత్తులకు సేంద్రీయ వ్యవసాయ విధానం ఎంతో దోహదపడుతుందని మండల యాంకర్ కుమారి పేర్కొన్నారు. ఈ మండలం బారువలో డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులకు ఘనజీవామృతం తయారీపై అవగాహన కల్పించారు. దేశవాళీ ఆవుపేడ, ఆవు మూత్రం, పప్పుదినుసుల పిండి, బెల్లం, పుట్టమట్టి ఉపయోగించి ఘనజీవామృతం తయారీ విధానం చూపించారు. నీడలో ఆరబెట్టి పంటలో వేయడం వల్ల పంటకు మంచి ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొన్నారు.

నేడు రోటరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం సోంపేటలో నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు తెలిపారు. విశాఖపట్నంకు చెందిన మెడికవర్ వైద్య బృందం హాజరు కానున్న ఈ శిబిరంలో పలు వ్యాధులకు సంబంధించిన నిపుణులు పాల్గొంటారని తెలిపారు. రోగులకు ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. రోటరీ భవనంలో జరిగే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.